శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# స్వర్ణాల ఘాట్‌లో 7న కార్తీక దీపోత్సవం



**నెల్లూరురూరల్, అక్టోబరు18 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని నెల్లూరు చెరువు స్వర్ణాల ఘాట్‌లో నవంబరు నెల ఏడవ తేదీన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మహాదీపోత్సవాన్ని నిర్వహిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం నగరంలోని వైకాపా రూరల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్తీక పౌర్ణమి సందర్భంగా గణేష్ ఘాట్‌లో విశేష పూజా కార్యక్రమాలుంటాయన్నారు. కార్తీక దీప విశిష్టత ప్రతిబింబించేలా ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఘాట్‌లో పార్థివ శివలింగాన్ని ఏర్పాటు చేస్తారన్నారు. ఉదయం నుండి ఎవరికి వారు తమ గోత్రనామాలతో అభిషేకాలు, అష్టోత్రం జరుపుకునే అవకాశాన్ని కల్పించామన్నారు. 11 గంటల నుండి 28మంది రుత్వికులతో వివిధ హోమాలు జరుగుతాయన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు 1008మంది మహిళలతో కార్తీక దీపోత్సవం జరుగుతుందన్నారు. అనంతరం సాయంత్రం ఆరు గంటలకు హరిద్వార్, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాల నుండి విచ్చేశే అర్చకస్వాములతో గంగాహారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారన్నారు. వివిద జీవనదుల నుండి తీసుకువచ్చిన జలాలతో డ్రోన్‌ల సహాయంతో దీపోత్సవంలో పాల్గొన్న భక్తులకు సంప్రోక్షణ చేస్తారన్నారు. కార్తీక దీపోత్సవ సమితికి సంఘీభావం తెలిపారు. భక్తులు విరివిగా దీపోత్సవంలో పాల్గొని తీర్ధప్రసాదాలు స్వీకరించి జయప్రదం చేయాలని కోరారు. అర్చక స్వాములు రఘు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# క్యాట్‌ఫిష్ చేపలు పట్టుకున్న మత్స్యశాఖ అధికారులు

## పట్టుకున్నారు.... వదిలివేశారు



**బుచ్చి అక్టోబర్ 18 ప్రభాతవార్త** క్యాట్ ఫిష్ అత్యంత ప్రమాదకరమని దీనిని పెంచరాదని ప్రభుత్వం నిషేదం విధించింది. బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని దామరమడుగు గ్రామంలోని చేపల గుంటలలో క్యాట్‌ఫిష్ పెంచుతున్న విషయం తెలిసి మత్యశాఖ అధికారులు క్యాట్‌ఫిష్‌ని పట్టుకున్నారు. సుధాకర్ అనే వ్యక్తి క్యాట్ ఫిష్ సాగు చేస్తున్నట్లు ఎప్‌డిఒ పొట్టయ్య తెలిపారు. పోలీసులు,విఆర్ఒ సమక్షంలో క్యాట్‌ఫిష్ భూమిలో పూడ్చిపెట్టడం జరిగిందని తెలిపారు. అయితే క్యాట్ ఫిష్ సాగు చేస్తున్న వ్యక్తిపైన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఏడి,మత్యశాఖ ఇనస్పెక్టర్ మొదటి తప్పుగా వదిలివేయమని చెప్పడం జరిగిందని అందువల్ల ఎటువంటి కేసు పెట్టలేదని ఆయన తెలిపారు. మత్యశాఖ అధికారులు క్షమాభిక్షలు కూడా పెడుతున్నారని విషయం ఆసక్తికరంగా ఉంది. క్యాట్‌ఫిష్ తింటే కా న్సర్ వ్యాధి భారిన పడతారని సుమారు 15 సంవత్సరాల క్రితం క్యాట్ ఫిష్ బ్యాను చేశారు.కాని బుచ్చిరెడ్డిపాళెం మండలంలో క్యాట్ ఫిష్ పెంపకం యదేచ్ఛగా జరుగుతుంది. దామరముడుగు,కాగులుపాడు గ్రామాలలో చేపలగుంటలో ఈ క్యాట్ ఫిష్‌లు ఎక్కువగా పెంచుతున్నారని తెలిసింది. వీటికి ఆహారం కోడి మాంసం వ్యర్ధ పదార్ధాలు, నిత్యం బెంగుళూరు,చెన్నై నుండి సంగం,బుచ్చిరెడ్డిపాలెం మండలాలకు వందల కొద్ది టన్నులు గుంటలలో వేసేందుకు ఈ వ్యర్ధాలు వస్తున్నాయి. వ్యర్ధాలు తీసుకొని వెళ్లే వాహనాలు రోడ్డుపైన ,బుచ్చిరెడ్డిపాళెం టౌన్‌లో వెళుతుంటే ప్రజలు ముక్కులు మూసుకుంటున్నారు. కోడి వ్యర్ధ పదార్ధాలు గుంటలలో వేసినందు వల్ల అవి కుళ్లి పోగా ఆ నీటిని కాలువలలోకి వదలడంతో కాలువలలో నీరు కలుషితమై వాటిని మూగజీవాలు త్రాగి లేని పోని రోగాల బారిన పడి మృత్యువాత పడుతున్నాయి. సంగం మండలంలో,దువ్వూరు,సిద్దీపురం, బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని దామరమడుగు,కాగులుపాడు మండలాలలకు నిత్యం పెద్దపెద్ద లారీలలో కోళ్ల వ్యర్ధాలు వస్తున్నాయి.మత్యశాఖ అధికారులు వీటిపైన ఎప్పుడు దృష్టిపెట్టిన దాఖలాలు లేదు అని తెలుసొ్తంది. ఉన్నతాధికారులు స్పందించి క్యాట్‌ఫిష్ సాగు చేస్తున్న వారిని అదుపులోకి తీసుకొని చేపల గుంటలలో కోళ్ల వ్యర్ధాలు వేయకుండా చూడాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



**కావలి, అక్టోబరు 18 ప్రభాతవార్త** ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్ నెల్లూరు జిల్లా అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావలి పట్టణ సిఐటియు కార్యాలయంలో మంగళవారం కావలి పట్టణ ఆశ వర్కర్ల రెండో సభ టి.వసుంధర అధ్యక్షతన జరిగింది. ఈ సభలో విజయలక్ష్మి మాట్లాడుతూ గతంలో కొన్ని రాష్ట్రాల్లో వున్న యూనియన్ ఇప్పుడు మహాశక్తిగా పెరిగి ఆలిండియా కమిటీగా ఏర్పడిందని ఇది చాలా మంచి పరిణామమని తెలిపారు. ఆశ వర్కర్లు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పని వత్తిడి పెరిగిందన్నారు. వారికి పది వేల రూపాయల జీతం కూడా రెండు సార్లు ఇస్తున్నారన్నారు. ఇది చాలా దుర్మార్గమన్నారు. ఈ సభలో సిఐటియు నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్.కె.రెహనాబేగం, కోశాధికారి మధుసూదనమ్మ, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, ఆశవర్కర్లు పాల్గొన్నారు. ఆశ వర్కర్ల యూనియన్ కావలి పట్టణ నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా పసుపులేటి పెంచలయ్య, కావలి పట్టణ అధ్యక్షురాలుగా ఎస్.గాయత్రి, ప్రధాన కార్యదర్శిగా టి.వసుంధరలు ఎన్నికయ్యారు. సభ్యులుగా యం.శాంతి, ఎస్.గాయత్రి, పి.సులోచన, జి.దయామనిలను ఎంపిక చేశారు.



**ముత్తుకూరు,అక్టోబరు 18 ప్రభాతవార్త** ముత్తుకూరు మండలంలోని నేలటూరు వద్ద నిర్మించిన ఏపీ జెన్‌కో మూడో యూనిట్‌ను ప్రారంభించేందుకు ఈనెల 27వ తేదీన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో సీఎం పర్యటన ఏర్పాట్లను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్పీ విజయారావు, అధికారులు పరిశీలించారు.



# టిఆర్‌ఎల్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ

**చేజర్ల,అక్టోబర్18,ప్రభాతవార్త:** తరగతి గదిలో చదవడం, వ్రాయడం లాంటి సామర్థ్యాల్లో వెనుకబడిన విద్యార్థుల్లో ఆసామార్థ్యాలను పెంచేందుకు టిఎఆర్ ఎల్ కార్యక్రమాన్ని రూపొందించి తద్వారా ఉపాధ్యాయులకు నాలుగు రోజులపాటు శిక్షణ ఇస్తున్నామని చేజర్ల మండల విద్యాశాఖాధికారి పంచాగ్నుల కళాధర్ పేర్కొన్నారు. మంగళవారం చేజర్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. చేజర్ల జిల్లాపరిత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.హైమావతి మాట్లాడారు. ఆమంచర్ల సుబ్రహ్మణ్యం, పులికొల్లు నరహరి, పొట్టా హరి , మాచునూరి మాల్యాద్రిలు రీసోర్స్‌పర్సన్‌లు వ్యవహరించారు.

# చంద్రబాబు దత్తపుత్రుడిగా పవన్‌కళ్యాణ్



**నెల్లూరురూరల్, అక్టోబరు18 ప్రభాతవార్త** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ప్రతిపక్షనేత చంద్రబాబునాయునికి దత్త పుత్రునిగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి విమర్శించారు. ఆయన ఓ పొలిటికల్ జోకర్ అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. మంగళవారం నెల్లూరు నగరంలోని వైయస్సార్సీపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుపుత్రునిపై నమ్మకంలేని ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు దత్తపుత్రుడైన పవన్‌తో రాజకీయ విన్యాసాలు చేస్తున్నారని ఆరోపించారు. స్వంత నియోజకవర్గంలో ఓటమి భయంతో చంద్రబాబు ప్రస్తుతం రెండో సీటు కోసం మరో నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ప్రస్తుత వైయస్సార్సీపి పాలనలో అభివృద్ధి, సంక్షేమం అంశాల్లో ఏమీ మాట్లాడలేని ప్రతిపక్షాలు ఏదో ఒక అంశంపై రాజకీయ దుమారాన్ని లేపాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉండడం ప్రతిపక్ష నేతలకు ఇష్టం ఉండదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను గ్రేటర్ స్థాయిలో అభివృద్ధి చేసినందువల్లే ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిందని గతంలో పవన్ పదేపదే వ్యాఖ్యానించారన్నారు. అందుకు సంబంధించిన ఆధారాలున్నాయన్నారు. ప్రస్తుతం మాట మార్చి మూడు రాజధానుల పేరిట మూడు ప్రాంతాల అభివృద్ధిని వ్యతిరేకించడం తగదన్నారు. ఆయా వ్యాఖ్యలపై ఆయనకే స్థిరత్వం లేదని ఎద్దేవా చేశారు.

గతంలో 64 అసెంబ్లీ స్థానాలు గెలిచి, పటిష్ట ప్రతిపక్ష నేతగా ఉన్న వైయస్ జగన్మోహన్‌రెడ్డిని విశాఖ ఎయిర్‌పోర్టులో రన్‌వే మీదే అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఆరోజు 'నారా' వారి రాజ్యాగం అమలులో ఉందన్నారు. ప్రస్తుతం కేవలం ఒక్క స్థానం గెలువక పోయినా పవన్ స్వేచ్ఛగా విహరించేందుకు అమలులో ఉన్న అంబేద్కర్ రాజ్యాంగమే కారణమని స్పష్టంచేశారు. రహస్య ఒప్పంద రాజకీయాలు చేస్తోన్న చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. ప్రతిపక్ష హోదాకు అర్హతలేని పవన్‌కు ముఖ్యమంత్రిని విమర్శించే నైతికహక్కు లేదన్నారు. విమర్శలు హోదాకు తగినట్టుగా ఉండాలని, వ్యక్తిగత విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**రైతులకు మేలు చేసేందుకే ధాన్యం కొనుగోళ్లు:**

రాష్ట్రంలో రైతులకు మేలు చేసేందుకే ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వం పెద్దఎత్తున చేపట్టిందని మంత్రి కాకాణి ఈసందర్భంగా వివరించారు. 15లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అదనంగా నిల్వ ఉంచి రైతులకు భరోసా ఇచ్చామన్నారు. రాష్ట్రంలో రైతుల కోసం రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసిన ఘనత వైయస్సార్సీపి ప్రభుత్వానికే దక్కుతోదన్నారు. రాజధానుల విషయంలో పవన్ స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మంత్రిపై దాడికి ప్రయత్నించిన వారి విషయంలోనూ స్పష్టత నివ్వాలని పట్టుబట్టారు. రాజకీయ స్థిరత్వం, పరిణితి లేని వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు.

# గ్రామ పంచాయితీల, సచివాలయాల పనితీరు పరిశీలించిన డిపివో

**కొడవలూరు అక్టోబర్ 18 ప్రభాతవార్త :** గ్రామ పంచాయితీలలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలు పై మరియు గ్రామ సచివాలయాల పనితీరు పై ఎటువంటి నెగటీవ్ న్యూస్ రాకుండా చూడాలని జిల్లా పంచాయితీ అదికారి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ యం. ధనలక్ష్మీ, మండల అధికారులతో సూచించారు. కొడవలూరు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టేంట్‌లతో సమీక్షా సమావేశమును ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పంచాయితీ అదికారి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ యం. ధనలక్ష్మీ విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు నిధులు సమకూర్చడంలో ముఖ్యమైన ఆదాయవనరైన ఇంటిపన్ను వసూళ్ళను 100 శాతం పూర్తి చేయాలని సూచిండం జరిగింది. గ్రామ పంచాయితీలలో పరిపాలన పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల విడుదలైన 15వ ఆర్థిక సంఘాల నిధులను నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలని ఆదేశించడం జరిగింది. పంచాయితీల జగనన్న స్వచ్ఛ సంకల్పం అమలు తీరును సమీక్షించడం జరిగింది. శిక్షణలో ఉన్న పంచాయితీ అధికారి సౌజన్య, ఎంపిడీవో సుబ్రహ్మణ్యం, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టేంట్‌లు పాల్గోన్నారు.



# భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి



**వెంకటాచలం అర్టోబర్ 18 ప్రభాతవార్త** ఈనెల 22 నుంచి జరుగునున్న కసుమూరు మస్తాన్‌వలీ గంధ మహోత్సవానికి విస్తృత ఏర్పాటు చేయాలని జిల్లా మైనార్టీశాఖాదికారి,కనకదుర్గా భవాని సూచించారు.కసుమూరులో మంగళవారం అన్ని శాఖలుదికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు.అమె మాట్లడుతూ గంధ మహోత్సవానికి తెలుగు రాష్ట్రాలు నుండే కాకుండా తమిళనాడు,కర్ణాటక,రాష్ట్రాలు నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశము ఉందన్నారు.అందు వలన అన్ని శాఖల అదికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవలన్నారు.ముఖ్యంగా పారిశుద్యంపై తాగునీరు,తాత్కాలిక మరుగుదోడ్లు,పార్కింగ్, విద్యుత్ వంటి వసతులు కల్పించాలన్నారు.ఈకార్యక్రములో సర్పంచ్ శివకూమర్,తహశీల్దార్ నాగరాజు,ఎంపీడివో సుస్మితరెడ్డి,జిల్లా వైసిపి అదికార ప్రతినిది మండల వెంకటశేషయ్య వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్ అహ్మద్‌బాష,తదితరులు పాల్గోన్నారు.

# సంగం తహసిల్దారు కార్యాలయాన్ని సందర్శించిన జెసి



**సంగం అక్టోబర్ 18 ప్రభాతవార్త** సంగం తహసిల్దారు కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాద్ సందర్శించారు. కార్యాలయంలో రీసర్వే,ఈకే వైసి ఈ క్రాప్ బుకింగ్‌లకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు.జిల్లాలో 118 గ్రామాలలో రీసర్వే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. సుమారు 100 గ్రామాలలో రీ సర్వే రెండు రోజుల్లో పూర్తి అవుతుందని తెలిపారు.ఈ నెల 25 వ తేది నాటికి రీ సర్వే పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో సాదాబైనామా రైతులకు సైతం పరిష్కార మార్గం చూపి భూహక్కు పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట తహసిల్దారు జయవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

# తడి, పొడి చెత్తను రీసైక్లింగ్‌కి అనువుగా సేకరించండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని చెత్తను సేకరిస్తున్న పారిశుధ్య నిర్వహణ కార్మికులు తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించినప్పుడే రీసైక్లింగ్ ద్వారా కంపోస్టు ఎరువులను తయారు చేసి పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా మార్చగలమని కమిషనర్ డి.హరిత సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక హరనాథపురంలోని 45 ఎంటి ఏరోబిక్ వేస్ట్ టు కంపోస్ట్ ప్లాంట్ నిర్వహణ పనితీరును ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలంతా తమ బాధ్యతగా భావించి తడి, పొడి చెత్తను విడివిడిగా డస్ట్‌బిన్‌లలో తీసిపెట్టాలని నగరపాలక సంస్థ వాహనాలకు అందించాలని ప్రజలను కోరారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలంతా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుని అత్యుత్తమ వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానంలో భాగంగా కార్పొరేషన్‌కు సహకరించాలని కమిషనర్ ఆకాంక్షించారు. అనంతరం స్థానిక అల్లీపురం, దొంతాలి డంపింగ్ యార్డులలో జరుగుతున్న పనులను పర్యవేక్షించిన కమిషనర్ యార్డులలో ఆధునిక రీసైక్లింగ్ పద్ధతిలో సమయానుకూలంగా చెత్తను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన అందిస్తున్న వైసిపి ప్రభుత్వం



**తోటపల్లిగూడూరు,అక్టోబరు 18 ప్రభాతవార్త** సంక్షేమ పాలన అందిస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలను అందుకుంటున్న ముఖ్యమంత్రిపై ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో వెనకడుగు వేసే ప్రసక్తేలేదని రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.సర్వేపల్లి నియోజక్వర్గం టిపి గూడూరు మండల కేంద్రంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి కాకాణి నిర్వహించారు.ఈసంధర్భంగా పెద్ద ఎత్తున హాజరైన మహిళలు,స్థానికులు వెంట రాగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న స ంక్షేమ కార్యక్రమాల కరదీపను అందిస్తూ,ప్రజలతో మంత్రి కాకాణి మమేకమయ్యారు.ఈసంధర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన సంస్కరణలు,అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించడం,అర్హతలు ఉండి సంక్షేమం అందని వారికి అందించడం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమ ముఖ్యోద్దేశమన్నారు.దాదాపు 3మసాలుగా గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు,ప్రతీ గ్రామంలో ప్రజలు ప్రభుత్వానికి నూటికి నూరు మార్కులు వేశరన్నారు.సంక్షేమ పాలన అందిస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలను అందుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహాన్‌రెడ్డిపై ప్రతిపక్షాలు రకరకాల అసత్య ఆరోపణలు చేస్తున్నాయన్నారు.ప్రతిపక్షాలు ఎన్ని అవరోధాలు కల్పించినప్పటికి,రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.ఈసంధర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మనబడి నాడునేడు రెండవ దశ అభివృద్ధి పనులకు మంత్రి కాకాణి శంకుస్థాపన చేశారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాకం అలేఖ్య,యంపిడిఓ హేమలత,తహసీల్దార్ హమీద్,సచివాలయ సిబ్బంది,వివిధ శాఖల,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం



**బిట్రగుంట, అక్టోబరు 18 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధి లోని శ్రీ వెంకటేశ్వరపాళెం-కావలి రైల్వే స్టే షన్ల మధ్య 216/22-24 వద్ద డౌన్‌లైన్‌లో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి రైలులో నుంచి జారిపడి మృతి చెందాడని జీఆర్‌పి ఎస్ఐ అరుణకుమారి తెలిపారు. మృతుడు తెలు పు రంగుటీషర్ట్, బ్లూకలర్ ప్యాంట్ ధరించి వున్నా డని, కుడి చేత మీద ఓంకారం నెమలిబొమ్మ, పప్పురామ్ అనే పచ్చబోట్లు వున్నాయని తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆదరణ కేంద్రంలో ఉచితంగా మందులు పంపిణీ



**బిట్రగుంట, అక్టోబరు 18 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆద రణ కేంద్రంలో అనాథలకు సుమారు ఆరు వేల రూపాయలు విలువ చేసే మందులను కాండ్ర సతీష్ నా యుడు సహకారంతో దాత దాసరి శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా మంగళవారం అందజేసినట్లు ఆదరణ కేంద్ర నిర్వాహకులు కె.సింహాద్రిరావు దంపతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీట్ల ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## జేసీ ఆదేశాలతో రైస్‌మిల్లుల ఆకస్మిక తనిఖీలు



**కోవూరు, అక్టోబర్18 ప్రభాతవార్త** : జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ఆదేశాల మేరకు కోవూరు మం డలంలో ఉన్న రైస్‌మిల్లులను మంగళవారం కోవూరు తహసీల్దార్ ఎం.పద్మజ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ కృష్ణప్రసాద్‌లు మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. రైస్‌మిల్లుల్లో బియ్యం నిల్వలు ఏ మే రకు ఉన్నాయి, ఎక్కడైనా రేషన్ బియ్యం ఉన్నాయా అనే విషయాలను కూడా అధికారులు నిశితంగా పరిశీలించారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, అక్టోబర్18 ప్రభాతవార్త** : కోవూరులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో ప్రాత:కాలమునే అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా కలికి భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వి కులు సుబ్బయ్యస్వామి, జయప్రకాష్‌స్వామి, భక్తులు ఉన్నారు.

## నాగభూషణంకు గౌరవ డాక్టరేట్



**కోవూరు, అక్టోబర్18 ప్రభాతవార్త** : నెల్లూరుకు చెందిన ప్రముఖ పాత్రికేయులు కొప్పోలు నాగభూషణం యాదవ్ గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆయనను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేకంగా సన్మానించారు. కోవూరుకు చెందిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్. గోపాల్ ఆయనకు శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ నాయకులు ఉన్నారు.

## గౌస్‌బాషా మృతదేహం లభ్యం



**కోవూరు, అక్టోబర్18 ప్రభాతవార్త** : కోవూరు మం డలం నేతాజీనగర్ ప్రాంతానికి చెందిన గౌస్ బాషాను నాలుగు రోజుల క్రితం అతి కిరాతకంగా హత్య చేసి గోతాములో కుక్కి వేగూరు కాలువ లోని తూములో పారవేసిన విషయం తెలుసు కున్న కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావులు ఆ మృతదేహాన్ని వెలికి తీశా రు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృ తదేహాన్ని బంధువులకు అందజేశారు. ఈ మే రకు నిందితులు రాము, ప్రసాద్‌లపై కేసు నమో దు చేసినట్లు సీఐ తెలిపారు.

## గ్రంధిని పరామర్శించిన మాలేపాటి

**కావలి, అక్టోబరు 18 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి యానాదిశెట్టిని ఆయన నివాసంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు షేక్ కరీముల్లాలు పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని టిడిపి పార్టీ బలోపేతంలో పాటుపడాలని వారు గ్రంధిని కోరారు. టిడిపి కావలి నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లాను దుశ్శా లువాతో గ్రంధి సత్కరించారు. మాలేపాటితో పాటు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, పోతుగంటి శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువకులకు ఉద్యోగవకాశాలు కల్పించాలి




**కావలి, అక్టోబరు 18 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకపోవడంతో వారు వక్రమార్గం వైపు పయనించడం వల్ల రాష్ట్రానికి చేడు వస్తోందని, నిరుద్యోగులందరికి వెంటనే ఉద్యోగాలు కల్పించాలని వివిధ పార్టీల, సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కె.యం.ఎ.సుబ్‌హాన్, క్రిస్టియన్ కేర్ రెస్టోర్ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షులు మైనంపాటి యేసురత్నం, దూదేకుల సంక్షేమ సంఘం జిల్లా మీడియా ప్రతినిధి షేక్ షాన్‌వాజ్, మువ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రఫీ అహ్మద్, స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా కావలిశాఖ అధ్యక్షులు మహ్మద్ అబుల్ ఆలా, దూదేకుల సంఘం నేత షేక్ మస్తాన్‌లు పాల్గొని మాట్లాడారు. ఒక వైపు నిరుద్యోగ సమస్య, మరో వైపు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఇంకొక వైపు అనేక సమస్యలతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారన్నారు. ఈ రాష్ట్రంలో పేద,మ ధ్యతరగతి ప్రజలు తీవ్రమైన నష్టాలకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్షం రెండు సమస్య లను పరిష్కరించడంలో వైఫల్యం చెందాయన్నారు. ప్రజలకు అండగా నిలవాల్సిన మీడియా ప్రజా వ్యతిరేక మీడియాగా మారిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయిలో ఈ నెల15వ తేది నుండి 31వ తేదివరకు ఆకలి రాజ్యం-నిరుద్యోగం భారతంపై ప్రచారాన్ని చేపట్టడం జరిగిం దన్నారు. అధిక ధరలు, పేదరికం, ఆకలి, నిరుద్యోగంపై ప్రజలకు అవగాహన కల్పిసు_న్నా మన్నారు. రాజ్యాంగపు ఆర్టికల్ 21 ప్రకారం జీవనోపాధి హక్కును ప్రాథమిక హక్కుగా ప్రకటించాలన్నారు. నిరుద్యో గులకు ఉపాధి లభించేంత వరకు సహేతుకమైన నిరుద్యోగ భృతి కల్పించాలన్నారు. పేదల కొనుగోలు సా మర్థ్యం పెంచే ఆర్థిక విధానాలు అమలుచేయాలన్నారు. తెల్లకార్డుదారులందరికి బిపిఎల్ గ్యాస్ సిలిండర్లు సబ్సిడీ ధరలకే ఇవ్వాలన్నారు. ఆకలి చావులు, రైతుల, నిరుద్యోగుల ఆత్మహత్యలను నివారిం చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన పథకాలు రూపొందించాలన్నారు. ఆహార భద్రతా చట్టం, అత్య వసర వసు_వుల సవరణ చట్టాలను సరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోలు, డీజల్‌లను జిఎస్టీ పరిధిలోకి తేవాలన్నారు. బ్లాక్ మార్కెట్, అవినీతిని అరికట్టాలన్నారు. అసంఘటిత ఆర్థిక రంగాలు బలోపే తమయ్యేం దుకు పథకాలు ప్రవేశపెట్టాలన్నారు. మహిళా కార్మికులకు సమాన వేతనాలు కల్పించాలన్నారు. ప్రజలకు పౌష్టికాహారం, మెరుగైన వైద్యం, విలువలతో కూడిన విద్యనందించాలన్నారు. 'ఆకలి రాజ్యం- నిరుద్యోగ భారతం' అనే నినాదంతో సాగుతున్న ఈ ప్రచార ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు సహకారం అందించాలని వారు కోరారు.

## క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే ప్రమాదం వుండదు



**కావలి, అక్టోబరు 18 ప్రభాతవార్త** క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే ప్రమాదం నుంచి బయట పడవ చ్చునని నెల్లూరు మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ శ్రీవిద్య తెలిపారు. కావలి పట్టణం కోఆపరేటివ్ కాలనీలోని ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో కళాశాల విద్యార్థినులకు మంగళవారం బ్రెస్ట్‌క్యాన్సర్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో డాక్టర్ శ్రీవిద్య పాల్గొని మాట్లాడారు. బ్రెస్ట్ క్యాన్సర్‌పై విద్యా ర్థినులకు అర్థమయ్యేలా ఆమె అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పౌష్టి కాహారం తీసుకొని తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. స్త్రీలలో ఎక్కువ మందికి వచ్చేది బ్రెస్ట్ క్యాన్సరేనని ఆమె తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్ గుర్తించడం, తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ తలపనేని ఉమ, మహిళా అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 34వ సారి రక్తదానం చేసిన బీద లక్ష్మీనంద




**కావలి, అక్టోబరు 18 ప్రభాతవార్త** లైవ్స్ బ్లడ్ వరల్డ్ సంస్థ అధ్యక్షుడు, ప్రముఖ రక్తదాన మోటివేటర్ బీద లక్ష్మీనంద కావలి రెడ్‌క్రాస్ రక్తనిధిలో మంగళవారం 34వ సారి స్వచ్ఛంద రక్తదానం చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. చెన్నైకి చెందిన భూమి ఎన్జీవో నిర్వహిస్తున్న దాన ఉత్సవ ఛాలెంజ్‌లో భాగంగా ఈ రోజు రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా సర్వే శాఖ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ లక్ష్మీనంద బిట్రగుంట గ్రామ సర్వేయర్‌గా విధులు నిర్వ హిస్తూనే సామాజిక బాధ్యతను గుర్తించి 34వ సారి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ లక్ష్మీనంద 2012 సంవత్సరం నుండి కావలి రెడ్‌క్రాస్ వాలంటీర్‌గా సేవలందిస్తూనే ప్రతి మూడు నెలలకు రక్తదానం చేస్తుంటారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రక్తనిధి కేంద్ర మేనేజర్ ప్రసాద్, రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చిన పోలీస్ కానిస్టేబుల్ దంపతులు



**కావలి, అక్టోబరు 18 ప్రభాతవార్త** కావలిపట్టణం లోని పోలీస్ కానిస్టేబుల్ షేక్‌బాబుల్, రమీజా దంపతుల కుమార్తె షేక్ సాదియా పుట్టిన రోజును పురస్కరించుకొని కావలి సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని యాచకులకు, నిరుపేదలకు భోజన ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవ స్థాపక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ కుమార్తె పుట్టిన రోజుకు ఆడంబరాలకు పోయి వృధా ఖర్చులు పెట్టకుండా ఈ పోలీస్ కానిస్టేబుల్ దంపతులు నిరుపేదల ఆకలి తీర్చడం ఎంతైనా అభినందనీయమన్నారు. షేక్ సాదియాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పెనుబల్లి ఆలయ భూములు వేలం



**బుచ్చి అక్టోబర్ 18 ప్రభాతవార్త** శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి ఆలయానికి చెందిన పెనుబల్లి గ్రామ భూములకు మూడు సంవత్సరాల కాలపరిమితికి బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. మొత్తం 13 బిట్లకుగాను 10 బిట్లకు వేలం పాటలో గ్రామస్తులు పోటీపోటీగా పాల్గొన్నారు. సంవత్సరం మక్తా7,40,500 లభించింది, బిట్లకు సరైన పాట రానందున వేలం పాటలు వాయిదా వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్ ,గుమ్మా రఘురామయ్య, ముంగరశివకుమార్, దేవాదాయశాఖ కోవూరు డివిజన్ ఇనస్పెక్టర్ ఎం సుధీర్,బుచ్చిరెడ్డిపాలెం సర్కిల్ ఇనెస్పెక్టర్ చిట్టేం కోటే శ్వరరావు, ఎస్ఐ వీరప్రతాప్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## ఎప్పటికైనా రాజధాని అమరావతే



**ఉదయగిరి అక్టోబర్ 18 ప్రభాతవార్త** ఎప్పటికైనా నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతేనని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి చెంచలబాబుయాదవ్ స్పష్టం చేశారు. ఉదయగిరి జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు అమరావతి రాజధానికి వ్యతిరేఖంగా మూడు రాజధానుల పేరుతో విశాఖ గర్జన అనే ఉద్యమం అధికార పార్టీ నాయకులు చేసిన కృత్రిమ ఉద్యమమని ఆయన విమర్శించారు. విశాఖ ప్రజలు విశాఖరాజధాని కావాలని కోరుకోవ డంలేదని స్పష ్ఠం చేశారు.కేవలం అధికారపార్టీ నాయకులు, మంత్రు లు,శా సనసభ్యులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికార బలంతో చేసే ఇలాంటి కృత్రిమ ఉద్యమాలు ప్రజలు ఎన్నటికి నమ్మరని స్పష్టం చేశారు.అమరావతి రైతులకు సీమాంధ్రలో ప్రజలు బ్రహ్మరథం పడుతు పూల హారతులతో స్వచ్ఛంధంగా స్వాగతం పలకడాన్ని అధికార పార్టీనాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నా రు.ఏలాగైనా అమరావతి రైతుల పాదయాత్ర అడ్డుకోవాలని ఒక దురు ద్దేశంతో విశాఖ గర్జన నిర్వహించారని ప్రజలు మద్దతు లేని ఏ ఉద్యమం కూడా ముందుకు సాగదని ఈ అధికార పార్టీ నాయకులు చేసిన తెలి వితక్కువ పని అని విమర్శించారు. అమరావతిని ఆంధ్రరాష్ట్రానికి ఎనాటికైనా ఏకైక రాజధానిగా కొన సాగుతుందని ఈ సందర్భంగా పేర్కున్నారు.

## వాహనచోదకులకు దడ పుట్టిస్తున్న ఎస్ఐ



**కావలి, అక్టోబరు 18 ప్రభాతవార్త** లైసెన్సులు లేకుండా చట్టవిరుద్ధంగా నడుపుతున్న ద్విచక్రవాహనదారులపై కావలి వన్‌టౌన్ మహిళా ఎస్ఐ పులి ఆదిలక్ష్మి ఆకస్మిక దాడులు నిర్వహించి దడపుట్టించారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులో మంగళవారం మండుటెండలో రోడ్డుపై పోలీస్ సిబ్బందితో ఆమె ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహి స్తు న్నా మన్నారు. లైసెన్సులు లేకుండా యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్నారన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్తున్నారన్నారు. ప్రమాదాలు నివారించేందుకే ఈ తనిఖీలు నిర్వహించామన్నారు. కొత్తకొత్త వాహనాలు వేరే ప్రాంతానికి చెందినవి తిరుగుతున్నాయని, వాటిపై పోలీస్ శాఖకు కొన్ని అనుమానాలు వున్నాయని వాటిని కూడా నిరోధించేందుకు ఈ తనిఖీలు చేస్తున్నామన్నారు.పలువువురికి ఫెనాల్టీలు విధించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిబిఆర్ విట్స్ గ్రంధాలయాధికారికి అవార్డు



**కావలి, అక్టోబరు 18 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని పిబిఆర్ విట్స్ కళాశాలకు చెందిన గ్రంధాలయ అధ్యాపకులు డాక్టర్ వంటేరు శేషయ్యకు నేషనల్ డైనమిక్ లైబ్రేరియన్ అవార్డు లభించింది. ఈ అవార్డును ఢిల్లీ ఐఐటి గ్రంధాలయాధికారి డాక్టర్ నబీ హసన్ చేతుల మీదుగా అందుకున్నారు. తమిళనాడు నమ్మక్కళ్ జిల్లా తిరుచెంగుడులో ఈ నెల 14,15 తేదిలలో జరిగిన జాతీయ సదస్సులో ఆయనకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దత్తాత్రేయ శర్మ, యాజమాన్యం ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఓపెన్ టెన్త్ ,ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**వింజమూరు, అక్టోబర్18, ప్రభాతవార్త:** ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఇన్‌ఫాంట్‌జీసెస్ ఉన్నతపాఠశాల ఎ-1 కోఆర్డినేటర్ ఐజాక్ తెలిపారు. 2022-23 విద్యాసంవత్సరానికి ఓపెన్ టెన్త్, ఇంటర్ ఆర్ట్స్ గ్రూపులో చేరే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కనీస విద్యార్హత లేనివారు కూడా 10వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ప్రభుత్వ, ప్రవేటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారికి చక్కటి అవకాశమన్నారు. దరఖాస్తులను 27వ తేదీ వరకు స్వీకరిస్తారన్నారు. మరిన్ని వివరాలకు ఇన్‌ఫాంట్‌జీసెస్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో సంప్రదించాలన్నారు. 9989005165 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తప్పిన ప్రమాదం..రోడ్డుపై రంధ్రం పూడ్చిన అధికారులు



కలిగిరి, అక్టోబర్18, ప్రభాతవార్త;కలిగిరి కొండా పురం రోడ్డులో పెద్ద పెను ప్రమాదం తప్పింది. ఈనెల13న వార్తలో ప్రచురించిన"పొంచిఉన్న పెద్దప్రమాదం..ఆదుమరిస్తేపెను ప్రమాదం "అనే వార్తకు స్పందించిన ఆర్అండ్‌బి అధికారులు మంగళవారం ప్రమాదస్థలాన్ని పరిశీలించారు. వెంటనే ఆర్అండ్‌బి ఎఇ ఆధ్వర్యంలోతాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. రోడ్డుపై రధ్రం పడిన స్థలంలో రోడ్డును తవ్వించి తత్కాలాకంగా ఆ ప్రాతంలో పంటకాలువ తూమును ఏర్పాటుచేసి పైన కంకరపోడిని పోయించారు. ఈ సందర్భంగా అక్కడకు చేరిన రైతులు మాట్లాడుతూ ఈ రోడ్డుకు ఆవలి వైపు పంటపొలాలు ఉన్నాయన్నారు. ఇప్పుడు వేసిన తూరు స్తానంలో మరియొక తూముఏర్పాటు చేయాలని రోడ్డుపనులు పక్కాగా జరిపించి తూములకు ఇరువైపులా రక్షణగోడ ఏర్పాటు చేయాలన్నారు. ఏదిఏమైనప్పటికీ అదికారులు ఇప్పటికైనా కలుగజేసుకొని తాత్కాలికంగానైనా మరమ్మత్తులు జరిపి ప్రమాదాన్ని నివారించినందుకు వాహనదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఓటుకు ఆదార్ అనుసందానం 45శాతంపూర్తి

**కలిగిరి, అక్టోబర్18, ప్రభాతవార్త;** భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటుకు ఆదార్ అనుసందానం కార్యక్రమం కలిగిరి మండలంలో 45శాతం పూర్తయినట్లు కలిగిరి మండల తాసిల్దారు క్రిష్ణప్రసాద్ తెలిపారు. కలిగిరి మం డలంలోని 23పంచాయితీలలో ఓటుకు ఆదార్ అనుసందానం కార్యక్రమం జరుగుతుంద న్నారు. ఈకార్యక్రమాన్ని ప్రతిచోటా బియల్‌ఓలు నిర్వహిస్తున్నారన్నారు. మండలంలో 36140మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీరిలోసుమారు 14000మంది ఓటర్లకు ఓటుకు ఆదార్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన 16140మందికి ఆదార్ నమోదు చేయాల్సిఉందన్నారు. ఈ కార్యక్రమం డిసెంబర్ నెలవరకు ఉన్నందున త్వరగానే టార్గెట్ పూర్తిచేయడం జరుగుతుందన్నారు.

## పుస్తకం హస్త భూషణం



**నెల్లూరు టౌన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఒక పాత చొక్కా అయినా తొడుక్కో కానీ కొత్త పుస్తకం మాత్రం కొనుక్కొని చదవాలని పినాకినీ యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్‌రాజు పేర్కొన్నారు. పినాకినీ యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరులోని వర్ధమాన సమాజం గ్రంథాలయమునకు రచయిత రఘుకుమార్ సౌజన్యంతో 200 పుస్తకాలను మురళీమోహన్‌రాజు బహుకరించారు. ఈ సందర్భంగా మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ పుస్తకం ద్వారానే ఎంతో మంది జ్ఞానాన్ని ఆపాదించి చరిత్ర పుటల్లో నిలిచిపోయారని, అందుకే పుస్తకం విలువ తెలుసుకోవాలన్నారు. పుస్తకం హస్తభూషణం లాంటిదని, అటువంటి పుస్తకం ద్వారా జ్ఞానాన్ని సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాయకులు మధుసూదన్, చంద్ర, నాగేశ్వరరావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 108సేవలకు గ్రహణం పట్టింది




**మర్రిపాడు, అక్టోబర్18, ప్రభాతవార్త:** అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి రోగులను తీసుకెళ్ళి ప్రాణాలను కాపాడే అపరసంజీవిని అయిన 108 సేవలకు మండలంలో గ్రహణం పట్టింది. వాహనం తరచూ రిపేరుకు రావడంతో ఆపదలో ఉన్న మండల ప్రజలకు గత కొన్ని రోజులుగా 108వాహనం లేక సేవలదించలేక పోతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో 108లేక పక్క మండలం వాహనం వచ్చే వరకు ఆగాల్సిందే. లేకపోతే ప్రజలు ప్రవేటు వాహనాలను ఆశ్రయించాల్సిందే. మండల వ్యాప్తంగా రోజువారీగా అత్యవసర పరిస్థితి లోప్రాణాలు కాపాడుతున్న ఈ వాహనం రాకపోకలు నిలిచిపోతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు. మర్రిపాడు మండల వ్యాప్తంగా చుట్టూ కొండచెట్లను ఆనుకొన ఇఉండే పెల్ల జనం వాహనాలు లేక ఆపదవస్తే పడరాని పాట్లు పడుతున్నారు. 7సంవత్సరాలుగా ఒకే వాహనం నడుస్తుండడంతో అది కండిషన్ కోల్పోయి మూలన పడింది. ఇప్పటవరకు మర్రిపాడు 108వాహనం సుమారు 3లక్షల నుండి సుమారు 5లక్షల కిలోమీటర్ల వరకు తిరిగినట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 3లక్షల కిలోమీటర్ల వరకు తిరిగిన వాహనాలను తొలగించి వాటి స్థానంలో కొత్తవి అందించాలి. కానీ ఇప్పటికీ కొత్తవి మంజూరు లేక అవే వాహనాలను వినియోగిస్తున్నారు. దీంతో వాహనాలు తుప్పుపట్టి తరచూ ఏదో ఒక సమస్యతో గ్యారేజీకి తరలుతున్నాయి. వాటికి మరమ్మత్తులు చేసేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించాల్స వస్తోంది. అయితే మండలంలో వాహనం మరమ్మత్తులకోసం చేసిన బిల్లులు కూడా కొన్ని నెలలుగా పెండింగ్‌లోనే ఉండి బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో వాహనాలు మెకానిక్ షెడ్‌కు వెళ్ళినప్పుడు బిల్లులు ఇవ్వడం లేదంటూ ఆవాహనాలను రోజుల తరబడి షెడ్డులోనే పెట్టుకుంటున్నారు. కావున సంబంధిత ఉన్నతాధికారులు చొరవతీసుకొని మెట్టప్రాంతమైన మర్రిపాడు మండలంలోని పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఆపదలో ఉన్న 108 అంబులెన్స్ మార్చి కొత్త వాహనాన్ని మర్రిపాడు మండలానికి ఇచ్చే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు మర్రిపాడు మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మరిన్ని ఉపయోగాలతో నూతన ఫైబర్ గ్యాస్

**ఆత్మకూరు, అక్టోబర్18, ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని ఇండియన్ గ్యాస్ స్పార్క్ ఏజెన్సీ ఇండియన్ ఆయిల్ కంపెనీ ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన 10కేజీల మల్టీపర్పస్ ఫైబర్ గ్యాస్ సిలిండర్‌ను మంగళవారం ఆత్మకూరు పట్టణ ప్రజలకు పరిచయం చేశారు. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లోని గ్యాస్ వినియోగదారులకు ఈ గ్యాస్ సిలిండర్ ఉపయోగాన్ని , దాని ప్రస్తుత ధర నూతన గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఉన్న నిబంధనలు వివరించారు. 10కేజీల అతి తక్కువ పరిమాణం కలిగిన గ్యాస్ సిలిండర్‌ను ఎక్కడికైనా తరలించేందుకు వీలుంటుందని , ఎటువంటి ప్రమాదం ఉండదని, సిలిండర్‌లో ఎంత గ్యాస్ ఉందో కూడా తెలుసుకోవచ్చుని ఏజెన్సీ నిర్వాహకులు నజీర్‌బాషా తెలిపారు. 10కేజీల నూతన గ్యాస్ సిలిండర్ గ్యాస్ కనెక్షన్ 3300 కాగా పాత సిలిండర్‌ను తీసుకొని వారు చెల్లించిన పాత డిపాజిట్లు దీంట్లో మినహాయించి మిగిలిన పైకానికి ఈ నూతన సిలిండర్‌ను అందజేస్తామని నజీర్‌బాషా తెలిపారు .ఆత్మకూరు పట్టణంలోని ప్రధాన వీధిలో బాబు గోల్డ్‌షాప్ సమీపంలో నిర్వహించిన ఈ అవగాహనా కార్యక్రమంలో పట్టణానికి చెందిన వినియోగదారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం 91వ జయంతి వేడుకలు



**మర్రిపాడు, అక్టోబర్18, ప్రభాతవార్త:** మర్రిపాడు మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి , భారతరత్న గ్రహీత డాక్టర్ అబ్దుల్ కలాం 91వ జయంతి వేడుకలను మంగళవారం మర్రిపాడు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఐ రాజేష్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆవాజ్‌కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె.రషీద్, కొవ్వూరు మండల ఆవాజ్‌కమిటీ అధ్యక్షులు చాంద్‌బాషా, ఆవాజ్‌కమిటీ ప్రనధాన కార్యదర్శి సయ్యద్ గౌస్‌బాషా, అధ్యక్షుడు కరిముల్లా, ఉపాధ్యక్షులు సయ్యద్ రహమతుల్లా, ప్రధానోపాధ్యాయురాలు శివజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆవాజ్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

## రసాబాసాగా మండల సర్వసభ్యసమావేశం




**సీతారామపురం, అక్టోబర్18, ప్రభాతవార్త:** స్తానిక ఎం.పి.డి.ఒ కార్యాలయంలో మండగళవారం జరిగిన మండల సర్వసభ్యసమావేశం రసాబాసాగా జరిగింది అదికార పార్టీకి చెందిన రెండు వర్గాలు జరిగిన పనులపై ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు.దీంతో పరిస్తితి తీవ్ర ఉద్రిక్తత పరిస్తితులు నెలకొనడంతో పోలీసులు రంగప్రవేశం చేసి వారిని అక్కడనుంచి పంపించివేశారు.మొత్తానికి ఈసమావేశం వాడీ,వేడిగా జరిగింది.ఈకార్యక్రమంలో ఎం.పి.పి చింతంరెడ్డి పద్మావతి,మండలకన్వీనర్ చింతంరెడ్డి. సుబ్బారెడ్డి,ఉపాద్యక్షులు కృష్ణారెడ్డి, శారమ్మ,ఎం.పి.డి.ఒ హైజాక్‌ప్రవీణ్,కలిగిరి సి.ఐ సాంబశివరావు, దుత్తలూరు, ఉదయగిరి,సీతారామపురం ఎస్.ఐలు,ఎం.పి.టి.సిలు,సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ ఏర్పాటు



**సైదాపురం, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ మంగళవారం మండల అధికారుల అధ్యక్షతన ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అద్యక్షతన కె.చంద్రమోహన్, ఉపాధ్యక్షులుగా టి.సుమలత, కార్యవర్గ సభ్యులుగా ఎం.వెంకటేశ్వర్లు, ఎం.మెర్సీ, కె.వి.ఎస్.చైతన్య, అవినాష్, ట్రెజరరీగా కృష్ణచైతన్య, సలహాదారునిగా జిలానీ బేగ్‌ను మండల పంచాయతీ కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ అసోసియేషన్‌కు శాలువాలతో అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్ ఇంజనీర్ల నిరసనలో పాల్గొన్న ఎస్ఈ




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** న్యాయమైన డిమాండ్ల సాధనకై ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా పంచాయితీరాజ్ ఇంజనీర్లు రెండవరోజైన మంగళవారం కూడా బోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నెల్లూరులోని పంచాయితీరాజ్ ఎస్ఈ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పంచాయితీరాజ్ సూపరెండెంట్ ఇంజనీర్ సుబ్రమణ్యం కూడా పాల్గొనడం గమనార్హం. జిల్లాలోని పంచాయితీరాజ్ ఎస్ఈ కార్యాలయంతోపాటు ఈఈ కార్యాలయాలలో..డివిజన కార్యాలయాలలో బోజన విరామ సమయంలో ఇంజనీర్లు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధులు జేఏసీ సెక్రటరీ జనరల్ మున్వర్, వైస్‌చైర్మన్ బాబూరావు, జేఏసీ నాయకులు జీసీవెంకయ్య, ఎస్‌కెరఫీలు ఈ సందర్బంగా మాట్లాడుతూ న్యాయమన డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 13 నుండి 15 వరకు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు కావడం జరిగిందన్న వారు 17 నుండి 19వ తేదీ వరకు బోజన విరామ సమయంలో ఎస్ఈ, ఈఈ, డివిజన్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టడం, 20వ తేదీ విజయవాడలోని పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ చీఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం, 24వ తేదీ నుండి సహాయ నిరాకరణ చేయడం జరుగుతుందన్నారు. 1.10.2018-31.05.19 మధ్యకాలంలో జరిగిన ఉపాధిహామీపథకం పనులు, ఎస్‌డీఎఫ్ పనులకు సంబందించి పంచాయితీరాజ్ ఇంజనీర్లపై ఎటువంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకూడదని, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల (రైతుభరోసాకేంద్రాలు, సచివాలయాలు, డిజిటల్‌లైబ్రరీలు) నిర్మాణాలకు సకాలంలో సిమెంట్, స్టీల్ తదితరాలు సరఫరా కాకపోవడం, చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడం కారణంగా నిర్దేశించిన గడువులో ఆయా భవనాల నిర్మాణం పూర్తికానందుకు పంచాయితీరాజ్ ఇంజనీర్లకు బాధ్యులను చేయవద్దని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే ఎటువంటి విచారణ, తగిన కారణాలు లేకుండా పంచాయితీరాజ్ ఇంజనీర్లపై చర్యలు తీసుకోవద్దని...ఖాళీగా వున్న ఏఈ-ఏఈఈ పోస్టులను తక్షణమే భర్తీచేయాలని.ప్రభుత్వ పనులకు సరఫరా చేస్తున్న సిమెంట్ నిల్వచేసుకొనే గోడవున్లు లేనందున ఆ పద్దతిని రద్దుచేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇక శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు, డేటా ఎంట్రీఆపరేటర్లకు, సాంకేతిక సహాయకులకు ప్రతినెలా సక్రమంగా వేతనాలు చెల్లించాలని..డీఈఈలకు ఆరు నెలలుగా చెల్లించాల్సిన వాహనాల అద్దెలను చెల్లించాలని.ఏఈ-ఏఈఈలకు ఏడాదిగా చెల్లించాల్సిన ఫిక్స్‌డ్ టీఏను చెల్లించాలని.కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు ఎస్ఈ, ఈఈ పోస్టులను మంజూరు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.

## నిరుద్యోగ యువకులకు ఉద్యోగవకాశాలు కల్పించాలి




**కావలి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకపోవడంతో వారు వక్రమార్గం వైపు పయనించడం వల్ల రాష్ట్రానికి చేడు వస్తోందని, నిరుద్యోగులందరికి వెంటనే ఉద్యోగాలు కల్పించాలని వివిధ పార్టీల, సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కె.యం.ఎ సుబ్‌హాన్, క్రిస్టియన్ కేర్ రెస్టోర్ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షులు మైనంపాటి యేసురత్నం, దూదేకుల సంక్షేమ సంఘం జిల్లా మీడియా ప్రతినిధి షేక్ షాన్‌వాజ్, మువ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రఫీ అహ్మద్, స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా కావలి శాఖ అధ్యక్షులు మహ్మద్ అబుల్ ఆలా, దూదేకుల సంఘం నేత షేక్ మస్తాన్‌లు పాల్గొని మాట్లాడారు. ఒక వైపు నిరుద్యోగ సమస్య, మరో వైపు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఇంకొక వైపు అనేక సమస్యలతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారన్నారు. ఈ రాష్ట్రంలో పేద,మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన నష్టాలకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్షం రెండు సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందాయన్నారు. ప్రజలకు అండగా నిలవాల్సిన మీడియా ప్రజా వ్యతిరేక మీడియాగా మారిందన్నారు. ఇటువంటి పరిస్దితులలో వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయిలో ఈ నెల 15వ తేది నుండి 31వ తేది వరకు ఆకలి రాజ్యం-నిరుద్యోగం భారతంపై ప్రచారాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అధిక ధరలు, పేదరికం, ఆకలి, నిరుద్యోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాజ్యాంగపు ఆర్టికల్ 21 ప్రకారం జీవనోపాధి హక్కును ప్రాథమిక హక్కుగా ప్రకటించాలన్నారు. నిరుద్యోగులకు ఉపాధి లభించేంత వరకు సహేతుకమైన నిరుద్యోగ భృతి కల్పించాలన్నారు. పేదల కొనుగోలు సామర్థ్యం పెంచే ఆర్థిక విధానాలు అమలుచేయాలన్నారు. తెల్లకార్డుదారులందరికి బిపిఎల్ గ్యాస్ సిలిండర్లు సబ్సిడీ ధరలకే ఇవ్వాలన్నారు. ఆకలి చావులు, రైతుల, నిరుద్యోగుల ఆత్మహత్యలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన పథకాలు రూపొందించాలన్నారు. ఆహార భద్రతా చట్టం, అత్యవసర వస్తువుల సవరణ చట్టాలను సరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోలు, డీజల్‌లను జిఎస్టీ పరిధిలోకి తేవాలన్నారు. బ్లాక్ మార్కెట్, అవినీతిని అరికట్టాలన్నారు. అసంఘటిత ఆర్థిక రంగాలు బలోపేతమయ్యేందుకు పథకాలు ప్రవేశపెట్టాలన్నారు. మహిళా కార్మికులకు సమాన వేతనాలు కల్పించాలన్నారు. ప్రజలకు పౌష్టికాహారం, మెరుగైన వైద్యం, విలువలతో కూడిన విద్యనందించాలన్నారు. 'ఆకలి రాజ్యం-నిరుద్యోగ భారతం' అనే నినాదంతో సాగుతున్న ఈ ప్రచార ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు సహకారం అందించాలని వారు కోరారు.

## వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

**అల్లూరు, అక్టోబరు 18 ప్రభాతవార్త:** అల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వాలంటీర్లకు



నియామక పత్రాలను మంగళవారం ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్బంగా ఎంపిపి శశిరేఖ మాట్లాడుతూ ఈ రోజు నలుగురికి నియామక పత్రాలు అందజేశామన్నారు. వారు బాధ్యతగా పనిచేసి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన ఏర్పర్చుకొని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మస్తాన్, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దారాని కలిసిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు

**కావలి రూరల్, అక్టోబరు 18 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



దారా శ్రీనివాసులును ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి మానిటరింగ్ కమిటీ సభ్యులు కోపోలు రఘు, వారి బృందం మర్యాదపూర్వకంగా కావలిలో కలిశారు. ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అకృత్యాల గురించి వారు తెలుసుకున్నారు. త్వరలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాల గురించి కావలిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారిని చైతన్యవంతం చేస్తామని తెలిపారు. ఈ అవగాహన సదస్సులకు అందరూ సహకరించాలని కోపోలు రఘు తెలిపారు. ఆయన వెంట మువ్వా రమేష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు బాగుకు డబ్బులు లేవ్.. మూడు రాజధానులు కడతారా

**కందుకూరు, అక్టోబర్18, ప్రభాతవార్త:** అందరూ నడిచే రోడ్లు గుంటలు పడి పూడ్చటానికే నిధులు లేని ప్రభుత్వం మూడు రాజధానులు ఎలా కడతారని టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు.అలివిగాని హామీలిచ్చి ప్రజలను వచించి అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి చిన్నటాపి గుంతలు పూడ్చటానికే మడమతిప్పారని



ఆరోపించారు.ఇటువంటి వ్యక్తి మూడు రాజధానులు కడతానంటూ మోసపూరితమైన ప్రకటనలు చేసి ప్రజల్లో విద్వేషాలు రగిలిస్తున్నారని విమర్శించారు.మంగళవారం సాయంత్రం కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డు,సాయినగర్ ప్రాంతాల్లో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు.ఇన్‌చార్జి నాగేశ్వరరావు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నరేళ్లుగా చిన్న రోడ్డు గుంతలు పూడ్చలేదన్నారు.పైగా రోడ్లు వేస్తున్నట్లు ప్రకటనలు ఇచ్చి కాలక్షేపం చేశారని ఎద్దేవా చేశారు.కందుకూరు నియోజకవర్గంలో తారు రోడ్లు అన్నిధ్వంసమైయ్యాయని పేర్కొన్నారు.ఇదేనా అభివృద్ధి అని ఆయన ప్రశ్నించారు.నియోజకవర్గంలో వైసీపి నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇక రాష్ట్రంలో వైసీపి పాలనపై ప్రజలు విసిగిపోయారని ఆయన పేర్కొన్నారు.బస్సు చార్జీలు పెంచి ప్రయాణీకులను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు.మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.మరోవైపు కులం, మతం,ప్రాంతీయ విద్వేషాల పేరుతో సామాన్యులని ఇబ్బంది పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు.అలివికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలపై అలివికాకుండా భారాలు మోపారని నాగేశ్వరరావు అన్నారు.మరోవైపు ప్రతిపక్ష నేతలను కుట్రపూరితంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.పరిపాలన చేతకాని జగన్‌మోహన్‌రెడ్డి మూడు రాజధానుల ఏర్పాటు పేరుతో మరో మోసానికి అంకురార్పణ చేశారని ఇది ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.కనీసం రోడ్లు వేయలేని వైసీపి ప్రభుత్వం చిన్న పాటి గుంతలను కూడా పూడ్చలేని స్థితిలో ఉండే ఆర్థిక వ్యవస్థ ఎలా విచ్చనమైందో అందరికీ స్పష్టంగా తెలిసిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పెద్దసంఖ్యలో హాజరైయ్యారు.

**దస్తావేజు పోయినది**

నా క్లయింటు వల్లటూరు లక్ష్మి భర్త పోలయ్య ఇచ్చిన సంజాయిషీ మేరకు నా క్లయింటు యొక్క ఖాళీ స్థలము యొక్క లింకు దాక్యుమెంట్ నెం.1064/1985, బుచ్చిరెడ్డిపాళెంలో తేది22.7.2022న బస్టాండు వద్ద జెరాక్స్ సెంటర్ నందు పోయినది. ఎవరికైనా ఈ దాక్యుమెంట్ దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

వల్లటూరు లక్ష్మి
సెల్ నెం.9885249790

సం/- ఐ.నరసింహారావు B.A., B.L
అడ్వకేట్ & నోటరీ
సెల్ నెం. 9848414967

## మార్కెట్ చైర్మన్ పదవి దళిత మహిళకు కేటాయింపు

**కందుకూరు, అక్టోబర్18, ప్రభాతవార్త:** కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దళిత మహిళకు కేటాయించారు.ఈ మేరకు ప్రభుత్వం నుంచి సంబంధిత అధికారులకు సమాచారం అందించడంతో ఉత్తర్వులు పంపించారు.నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కందుకూరులో ఏర్పడింది.అప్పట్లో కొండేపి,కందుకూరు,దర్శి,కనిగిరితోపాటు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 24మండలాలతో ఈ వ్యవసాయ మార్కెట్‌ను ఇక్కడ ఏర్పాటు చేశారు.కాలక్రమేనా ఏ నియోజకవర్గంకు ఆ నియోజకవర్గం పరిధిలో మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.ఇప్పుడు కందుకూరు నెల్లూరు జిల్లాలో కలవడంతో అధికార పార్టీ ఇచ్చే పదవుల్లో మార్పులు చోటుచేసుకున్నాయి.మరోవైపు ఇప్పటివరకు కందుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇతర వర్గాలకు దక్కలేదు.అయితే వివిధ పార్టీలు రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వివిధ కులాల వారికి ఈ చైర్మన్ పదవిని కేటాయిస్తూ వచ్చారు.ఇప్పుడు నేరుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లు వర్తిస్తూ ఆదేశించారు. ఇందులో భాగంగా ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడ వైసీపిలో కీలక పాత్ర పోషిస్తున్న గణేశం గంగిరెడ్డి సతీమణికి ఈ పదవి వరించింది.గత ఏడాదిగా ఖాళీగా ఉంది.ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ కమిటీ చైర్మన్లను నియమించడానికి ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించింది.ఇందులో భాగంగా కందుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళలకు కేటాయించారు.అధికారకంగా స్థానిక శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి పేరును సూచిస్తూ ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుంది.అనంతరం పేరును ఖరారు చేస్తారు.

## చెన్నూరురోడ్డులో నూతన విద్యుత్ స్తంబాల ఏర్పాటు కు పరిశీలన



**బుచ్చి అక్టోబర్ 18 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో చెన్నూరు రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు తొలగించి వాటిని వెనుకకు జరిపి కొత్త స్తంబాలు వేసేందుకు కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏడి శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఏఇ దయానంద్,వైసిపి నాయకులు ఇన్నమూరి నరసింహరావు (లాయర్ ) పరిశీలించారు.ఈ సందర్బంగా ఏడి శ్రీనివాసులు మాట్లాడుతు స్తంబాలు మార్చేందుకు అంచనాలు తయారు చేయడం జరిగిందని చెప్పారు. ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి మంజూరు చేయించిన అనంతరం వెంటనే పని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు రెండు మూడు రోజులలో డ్రైన్ పనులు ప్రారంభించేందుకు పూర్తి స్థాయిలో సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. డ్రైన్ పనులు అయిపోయేలోపు స్తంబాలు కూడా వెనుక జరిపి ఎవ్వరికి ఇబ్బందులు లేకుండా చేయనున్నట్లు తెలిపారు.

## దోమల నివారణ చర్యలు



ఉదయగిరి అక్టోబర్ 18 ప్రభాతవార్తఉదయగిరి మేజర్ పంచాయితీకి వచ్చి ఫాగింగ్ మిషన్‌ను ఇఒ నరసయ్య ఉపసర్పంచ్ ముత్తుజా ప్రారంభించారు.ఈ సందర ్భంగా ఉపసర్పంచ్ ముత్తుజా మాట్లాడుతు పట్టణంలో ప్రజలు దోమల నుండి వ్యాధుల నుండి రక్షణ పొందేందుకు ప్రతి వీదిలో దోమల నివారణ చర్యలు పాగింగ్ మిషన్ అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ప్రజలు పట్టణంలో నెలకొన్న విషజ్వరాలు దృష్టిలో ఉంచుకొని ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిలువలు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సిబ్బంది వచ్చినప్పుడు ,వీదులలో స్రేయింగ్ చేసే సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపినాయకులు గడియాలసి యజ్దాని,జబ్బర్ యజ్దాని,లాడిన్ సర్దార్,జపూర్,పెంచలయ్య,సుందరబాబు,సుభానీ,బాబు,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పొగనారుమాళ్లలో యాజమాన్యపద్ధతులు

**వలేటివారిపాలెం అక్టోబరు 18, ప్రభాతవార్త** పొగనారుమళ్లలో యాజమాన్యపద్ధతులు పాటించాలని కందుకూరు పొగాకు బోర్డు వేలం -2 కేంద్ర నిర్వహణాధికారి కె.రాజగోపాల్ రైతులుకు సూచించారు. మంగళవారం మండలంలోని అయ్యవారిపల్లెలో పొగనారుమళ్లపెంపకందారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని పొగనారుమళ్ల రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఇటీవల కురుస్తున్నవర్షాలకు పొగనారుమళ్లకు తెగుళ్లు సోకే ప్రమాదం ఉందన్నారు. గాలిలో తేమశాతం అధికంగా ఉండడం వలన నారుమడిలో బూజు తెగులు,ఆకుమచ్చ తెగులు, చుక్క తెగులు, కాండం తొలుచు తెగులు తదితర చీడపీడలు సోకే అవకాశం ఉందన్నారు.వీటి నివారణకు తగిన జాగ్రర్తలు తీసుకోవాలన్నారు.నివారణ చర్యలుకు సంబందిత వ్యవసాయ అధికారులును సంప్రదించి తగిన మోతాదులో పురుగు మందు నివారిణి ద్రావణాన్ని పిచికారీ చేయాలని రాజగోపాల్ సూచించారు. ఈకార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ సునీల్ జీపీఐ డీవో ఉన్నం శ్రీణివాసులుతోపాటు పలువురు రైతులు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

## దాతలు సహకరించండి ......నా బిడ్డను కాపాడండి



**సంగం అక్టోబర్ 17 ప్రభాతవార్త** సుమారు నెల రోజులపై నుండి హాస్పట్‌లలో మృత్యువుతో పోరాటం చేస్తున్న తన బిడ్డను కాపాడమని దాతలు సహకరించాలని ఓ తండ్రి దాతలను కన్నీటి పర్యంతం అభ్యర్థిస్తున్నాడు. సంగం మండలం దువ్వూరు గ్రామానికి చెందిన పల్లం ప్రమోద్ ఐటిఐ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. గత నెల 7 వ తేది పెద్దమ్మ ఇంటికి వెళ్లి వస్తున్న క్రమంలో ఇందుకూరుపేట మండలం జేజేపేట వద్ద ఆటో ఢీకోన్న ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైయ్యాడు. తలకు తీవ్ర గాయాలు కావడం,పక్కటెముకలు విరిగి పోవడం జరిగింది. నెల్లూరులోని ఒ ప్రవేటు వైద్యశాలలో చికిత్స చేయించారు. అప్పటికే ప్రమోదు కోమాలోకి వెళ్లి పోయాడు. వెంటనే అతనిని చెన్నైలోని ఒ ప్రవేటు వైద్యశాలకు తరలించారు. 20 రోజులు ప్రవేటు వైద్యశాలలో చికిత్స అందించగా అతను కోమాలనుండి బయటకు వచ్చాడు. తల్లి అంగన్‌వాడీ ఆయాగా పనిచేస్తుంది, తండ్రి వెంకటరమణయ్య కూలి పనులకు వెళుతుంటాడు. ఉన్న ఇల్లు కాస్తా తాకట్టుపెట్టి 15 లక్షల రూపాయాలతో వైద్యచేయించారు. ప్రమోదుకు ఇంకా మెరుగైన వైద్యం అవసరమని మెదడు,లివర్, పక్కటెముకలు ఆపరేషన్ అవసరమని మరో 10 లక్షలు అవసరమని వైద్యులు చెబుతున్నారని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమౌతున్నారు.ఉన్నవన్ని అమ్మి వైద్యానికి ఖర్చు చేశామని ప్రస్తుతం తమ వద్ద ఏమిలేదని దాతలు స్పందించి తమ బిడ్డను ఆదుకోవాలని ఆదంపతులు కన్నీటి పర్యంతమౌతున్నారు. బ్యాంక్‌ఆప్ బరోడా అకౌంట్ నెంబర్ 52290100002524 అని ఐఎఫ్‌సికోడ్ 544012003 అని ఫోన్‌పే 9392194865 అని తెలిపారు .ప్రభుత్వం కూడా స్పందించి తమ బిడ్డను కాపాడాలని వారు కోరుతున్నారు.

## వ్యవసాయాన్ని పండుగ చేశాం



**కోవూరు,అక్టోబర్18 ప్రభాతవార్త** : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వ్యవసాయం పండుగలా మారిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలోని రైతుభరోసా కేంద్రంలో మంగళవారం రైతులకు సబ్సిడీతో విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రం వద్దే రైతులకు వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందిస్తున్నామని, ప్రతి రైతు ఈ క్రాప్ , ఈకేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇవి చేసుకోకపోతే ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు పంటల భీమా, రైతుభరోసా రాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా సలహా మండలి చైర్మన్ డి. నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్. ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డి, సాయిలక్ష్మి, గ్రామ సర్పంచ్ బి. శ్రీదేవి,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ ఎం. పద్మజ, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, పార్టీ సీనియర్ నేతలు మధుసూదన్‌రెడ్డి, ఆదిరెడ్డి, సుధాకర్, శ్రీధర్, సుధాకర్‌రెడ్డి, వెంకటరమణ, ఎం. చిరంజీవి, అంజన్‌రావు, కె. ప్రసాద్, కె. మల్లికార్జున, జి. మల్లికార్జునరావు, తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా గౌస్ కుటుంబాన్ని ఆదుకుంటాం



**కోవూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** తెలికపాటి ఘర్షణల కారణంగా అమానుషంగా హత్యకు గురైన గౌస్ బాషా కుటుంబాన్ని ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఆదుకోవడమే కాకుండా వారికి తాము అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మంగళవారం గౌస్ బాషా అంత్యక్రియల్లో కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డితో కలిసి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌస్ బాషాను అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితులకు సరైన శిక్ష పడేలా కోవూరు సీఐ చొరవ తీసుకోవాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం గౌస్ బాషా కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ. 50 వేలను వారి తండ్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సీహెచ్ కృష్ణచైతన్య, వీరేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సూరిశెట్టి శ్రీనివాసులు, విజయకుమార్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పడుగుపాడు మసీదు నుంచి టెక్కే వరకు అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఖర్చులను ఆన్‌లైన్‌లో నిర్వహించండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థకు సంబంధించిన అన్ని విభాగాల జమా ఖర్చులను క్రమ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించి అన్ని పద్దులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కమిషనర్ డి.హరిత అధికారులను ఆదేశించారు. అకౌంట్స్ విభాగం అధికారులు, సిబ్బందితో కమిషనర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు అకౌంట్స్ వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని, సమగ్ర వివరాలతో బిల్లులన్నీ పెండింగ్ లేకుండా చూడాలని కమిషనర్ సూచించారు. అకౌంట్స్ విభాగం అధికారులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు పేద వర్గాలకు పంచాలి

**తోటపల్లిగూడూరు,అక్టోబరు 18 ప్రభాతవార్త** వరిగొండ ఆర్‌వి.కండ్రిగ ప్రభుత్వ భూములు పేద వర్గాలకు పంచాలని మండలంలోని వరిగొండ ఆర్వీ కండ్రిగ ప్రభుత్వ భూములను పేద వర్గాలకు పంచాలని మంగళవారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలలో నేతలు పేర్కొన్నారు.నరుకూరులోని జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో వ్యవసాయ స్మారక సిఐటియు కార్యాలయంలో వ్యవసాయకార్మిక సంఘం మహాసభ నిర్వహించారు.పచ్చ మధు అధ్యక్షతన జరిగిన మహాసభలో ముఖ్య అతిధులుగా జొన్నలగడ్డ వెంకమరాజు మంగలి పుల్లయ్య హాజరైయ్యారు.తొలుత కాల్తిరెడ్డి రమణమ్మ తదితర నేతలు జక్కా వెంకయ్య,పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులుర్పించారు.కార్మిక జెండాను ఆవిష్కరించారు. మండల సిపిఎం నాయకులు వేగూరు వెంకయ్య సమావేశ ప్రధాన్యతను వివరించారు.నూతన కమిటీని ఎంపిక చేశారు.ఈకమిటీలో గౌరవ అధ్యక్షురాలిగా కాల్తిరెడ్డి రవణమ్మ,అధ్యక్షులుగా ఉండ్రాళ్ళ సీనయ్య,ఉపాధ్యక్షులుగా వేగూరు వెంకయ్య,కార్యదర్శిగా పచ్చామధుతో కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.

## పేదరిక నిర్మూలనకు కృషి చేద్దాం

**చేజర్ల, అక్టోబర్18,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనిఎంపిడిఒ ఎన్.విజయలలిత పేర్కొన్నారు. మంగళవారం చేజర్ల వెలుగు కార్యాలయంలో విఒఎ , విఒఒబి లకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్త్రీనిధి ఏజిఎం హేమంత్, ఎపిఎం సుజన, సిసిలు , విఒఎలు పాల్గొన్నారు. చేజర్ల మండలంలో పొదుపు మహిళలు స్రీనిధి ద్వారా రుణాలు పొంది ఉండి , ఆకుటుంబంలో యజమాని మృతిచెందితే చెల్లించాల్సిన మిగతా రుణాన్ని రద్దు చేసే విషయమై గ్రామాల్లో విచారణ నిర్వహించారు. మండలంలోని ఎన్‌వికండ్రిక, చిత్తలూరు, బోడిపాడు గ్రామాల్లో మృతిచెందిన వారి ఇళ్ళకు వెళ్ళి విచారించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ఎజిఎం హేమంత్ తెలిపారు. మండలంలో ఈ మూడు గ్రామాల్లో జరిగిన మృతులకు సంబంధించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి లబ్ధిదారులకు తగు న్యాయం చేస్తామన్నారు. ఎపిఎం సుజన, విఒఎలు పాల్గొన్నారు .

## మహిళా సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వంలో పెద్దపీట



**కోవూరు,అక్టోబర్18 ప్రభాతవార్త** : రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారి స్వయం ఉపాధి పెంపుదల చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రకటించిన పదవులతో పాటు అనేక పదవులను కూఆ 50 శాతం కేవలం మహిళలకు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ వారి స్వయం అభివృద్ధికి చేయూత పథకాన్ని ప్రవేశపెట్టి మహిళల గుండెల్లో ముఖ్యమంత్రి కొలువయ్యారన్నారు. కోవూరు నియోజకవర్గంలో మూడు విడతల చేయూత ద్వారా 60 వేల మంది మహిళలకు 99.30 కోట్ల మేర నిధులు వారి వారి ఖాతాలో జమ చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు ఏవీ కూడా మహిళల సంక్షేమంపై దృష్టి సారించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన గడపగడపకు ప్రభుత్వం ద్వారా మంగళవారం నాటికి 24 సచివలయాల పరిధిలో 21,840 ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం ఇప్పటివరకు అందించిన పథకాలకు సంబంధించిన కరపత్రాలను వారికి అందించడమే కాకుండా ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన అభివృద్ధిపై వారికి వివరించడం జరిగిందన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు ముఖ్యమంత్రిపై ప్రత్యేక ప్రశంసలు కురిపిస్తున్నారన్నారు. ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి ఆయనే అని ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కాంచలేక లేనిపోని విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.

**– సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ** కోవూరు నియోజకవర్గ పరిధిలోని విడవలూరు మండలానికి చెందిన సింహాద్రి యశ్వంత్‌కు 3 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదేవిధంగా ఇందుకూరుపేటకు చెందిన షేక్ ఖాజా రంతుల్లాకు లక్షా 20 వేలు ,అలగానిపాడు గ్రామానికి చెందిన వి. వెంకటరమణయ్యకు 55 వేల రూపాయలు, షేక్ మహబూబ్ బాషాకు 36 వేలు, బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన ఏ. వెంకటనారాయణకు 50 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా సలహా మండలి చైర్మన్ డి. నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్. ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డి, సాయిలక్ష్మి, గ్రామ సర్పంచ్ బి.శ్రీదేవి,ఎస్సీ, ఎస్టీఅట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బ రాయుడు ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి,ఎంపీడీవో శ్రీహరి,తహసీల్దార్ ఎం.పద్మజ,మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, పార్టీ సీనియర్ నేతలు మధుసూదన్‌రెడ్డి,ఆదిరెడ్డి,సుధాకర్, శ్రీధర్,సుధాకర్‌రెడ్డి, వెంకటరమణ, ఎం. చిరంజీవి,అంజన్‌రావు, కె.ప్రసాద్, కె. మల్లికార్జున, జి.మల్లికార్జునరావు, తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో సురక్షిత నీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం



**పాటూరు( కోవూరు,)అక్టోబర్18 ప్రభాతవార్త** : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సురక్షిత నీరు అందించాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో ప్రభుత్వం ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని దళిత వాడలో 5 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ప్రజలు ఈ వాటర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ఆ ప్రాంతానికి చెందిన మూడు పొదుపు గ్రూపులకు ఒక్కో గ్రూపుకు 12 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ సలహా సలహా మండలి చైర్మన్ డి. నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్. ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డి, సాయిలక్ష్మి, గ్రామ సర్పంచ్ బి. శ్రీదేవి,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్, ఏఈ జగదీష్, పీఆర్‌ఏఈ పరమేశ్వరలింగం, గృహ నిర్మాణ శాఖ ఏఈ భాస్కర్‌రెడి , ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు. పార్టీ సీనియర్ నేతలు మధుసూదన్‌రెడ్డి, ఆదిరెడ్డి, సుధాకర్, శ్రీధర్, సుధాకర్‌రెడ్డి, వెంకటరమణ, కె. ప్రసాద్, కె. మల్లికార్జున, జి. మల్లికార్జునరావు, తదితరులు ఉన్నారు.

## 27న ఎ.పి జన్‌కోకి సి.ఎం రాక : వ్యవసాయశాఖామంత్రి కాకాణి



**ముత్తుకూరు,అక్టోబర్18,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండలంలోని నేలటూరువద్ద నిర్మించావున్న దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబందించి మూడవయూనిట్ ఆయన చేతులమీదుగా జాతికి అంకితం చేయనున్నట్లు వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి తెలిపాడు.ఈసందర్బంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలపరిధిలోని సుదీర్ఘకాలంగా పెండింగులోవున్న నాన్‌ఫిషర్‌మేన్ ప్యాకేజి సంబందించి ప్యాకేజీకి2019 సంవత్సరంలో ఏప్రేల్ మాసం నాటికి తెల్లరేషన్‌కార్డు కలిగివున్న 25వేల రూపాయలు ప్రతికుటుంబానికి అందజేయడం జరుగుతుంద న్నారు. 2019సంవత్సరం ఎన్నికలకు ముందు కొంతమందికి ఈప్యాకేజికింద 14వేల రూపాయల ఆర్ధికసాయం అందజేయడం జరిగిందని వారికి కూడరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విదంగా 25వేల రూపాయలు అందజేసిన ఆర్ధికసాయం మినహాయించి మిగిలిన మొత్తాన్ని అందజేయడం జరుగుతుందని అలాగే అర్హతవుండి ఇంకెవరికైనా నాన్‌ఫిషర్‌మెన్ ప్యాకేజి అందకపోతే అదికారుల దృష్టికి తీసుకుపోవాలని ఆయన సూచించారు.వీటిలోపాటు జిల్లాకు సంబందించి అనేకఅభివృద్ధి కార్యక్రమాలకు సి.ఎం చేతుల మీదుగా శంకుస్తాపన చేసేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రెండవసారి సర్వేపల్లి నియోజకవర్గానికి రానున్న సందర్బంగా ఘనస్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.ఈప్రాంతంలో మినీ ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుకు అనుమతులు తీసుకొని ముఖ్యమంత్రి చేతులు మీదుగా శంకుస్తాపన చేసేవిదంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.ఆయన వెంట జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు,జిల్లా ఎస్.పి విజయరావు,ఎపి.జన్‌కో రాష్ట్ర డైరెక్టర్ జి.చంద్రశేఖర్‌రాజు,ఆర్.డి.ఒ మలోల ,నుడా వైస్ చైర్మన్ టి.బాపిరెడ్డి,తహసిల్‌దార్ మనోహర్‌బాబు,మండలకన్వీనర్ మెట్టా.విష్ణువర్ధనరెడ్డిలు పాల్గొన్నారు.ముందుగా బహిరంగసభా వేదిక,హెలిపాడ్,స్తలాన్ని,పైలాన్ ఏర్పాటును,మూడోయూనిట్ కంట్రోల్ పాయింటును పరిశీలించారు.

## జెఎన్‌టియు నిర్ణయం హర్షిందగ్గవిషయం

**నెల్లూరు అక్టోబర్ 18, ప్రభాతవార్త–వైద్యం** క్రెడిట్స్‌తో సంబంధం లేకుండా బీ ఫార్మసీ, బిటెక్ విద్యార్థులను తదుపరి విద్యా సంవత్సరానికి కొనసాగిస్తూ అనంతపురం జెఎన్‌టియు తీసుకున్న నిర్ణయం హర్షించ దగ్గవిషయమని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్.అమృల్లా మంగళవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. జెఎన్‌టియు అనంతపురం ఉపకులపతి ఆచార్య జింక.రంగజనార్ధన్ ఆదేశాల మేరకు అనంతపురం జెఎన్‌టియు పరిధిలో ఉన్న కళాశాలలో చదువుతూ క్రెడిట్స్ కారణంగా డీటెండ్ అయిన 2,700మంది విద్యార్థులను తదుపరి విద్యా సంవత్సరానికి కొనసాగిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలకు ఉత్తర్వులు జారీ చేశారని వివరించారు. ఈ తరుణంలో అనంతపురం జెఎన్‌టియు ముట్టడి నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నామని ఆయన ఆ ప్రకటనలో వెల్లడించారు.

## భూముల రీసర్వే వేగవంతంగా పూర్తి చేయాలి



**కొడవలూరు అక్టోబర్ 18 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం భూముల రీసర్వేను సమగ్రంగా పూర్తి చేయాలని ఆర్‌డవో శ్రీనానాయక్ రెవినూ అధికారులకు అదేశించారు. కొడవలూరు మండలోని తహసీల్ధారు కార్యాలయంలో మంగళవారం తహసీల్ధారు రమాదేవి భూముల రీసర్వేలో భాగంగా విఆర్‌వోలతో నిర్వహించిన సమిక్ష సమావేశమునకు ముఖ్యఅతిథిగా కావలి డివిజన్ ఆర్‌డివో శ్రీనానాయక్ హాజరైనారు. ఈ సమిక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో దామేగుంట, నాయుడుపాలెం, వెంకన్నపురం, కొడవలూరు, నార్తరాజుపాలెం, రామన్నపాలెం, బసవాయపాలెం, గుండాలమ్మ పాలెం మరియు ఆలూరుపాడు గ్రామాల భూముల రీసర్వేను అక్టోబరు 22వ తేదిలోగా పూర్తి చేయాలని విఆర్‌వోలకు అదేశించారు. అంతేకాక ఎటువంటి వివాదాలు లేకుండా సమగ్రంగా సర్వేను పూర్తి చేయాలిని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్ధారు రమాదేవి, డిప్యూటి తహసీల్ధారు మధు, కావలి డిఐ రాములు, మండల ఆర్‌ఐ మల్లికార్జున్, సురేష్, సర్వేయర్ మహబూబ్ భాష, విఆర్‌వోలు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గోన్నారు.

## నిధుల దుర్వినియోగంపై సీఐడీతో విచారణ



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 18 ప్రభాతవార్త** జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజర్ కార్యాలయం వేదికగా జరిగిన నిధుల దుర్వినియోగంపై సీఈడీచే విచారణ జరిపించాలని కోరుతూ బిజెపి నేత..నమామిగంగే రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్ మంగళవారం కలెక్టరేట్‌లో డిఆర్వో వెంకటనారాయణమ్మకు వినతిపత్రం అందజేశారు. రైతులకు చెల్లించాల్సి రవాణాఛార్జీలు ...ధాన్యం డబ్బులు దాదాపుగారూ. 30 కోట్లు పక్కదారి పట్టించడం విస్మ యానికి గురిచేసిందని ఆ వినతిపత్రంలో పేర్కొన్న మిడతల రమేష్ జరిగిన ఈ భారీ కుంభకోణం కేసులో క్రిందిస్థాయి ఉద్యోగులను.. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఇరికించి ఉన్న తాధికారులు తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఈ కేసును సీఐడీకి అప్పజెప్పా లని..కేవలం రెండున్నర సంవత్సరాల కాలానికి సంబంధించి జరిగిన ఆడిట్‌లోనే ఇంత మొత్తంలో నిధులు దారిమళ్లించినట్లు వెల్లడైన నేపథ్యంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఉద్యోగంలో చేరిన 2007 నుండి లెక్కలు చూడాలన్నారు. ఒక్క నెల్లూరుజిల్లాలోనే కాకుండా అన్ని జిల్లాలలోని పౌరసరఫరాలసంస్థ కార్యాలయాలలో ఆర్థిక లావాదేవీలపై విచారణ జరిపించాలని మిడతల రమేష్ ఆ వినతిపత్రంలో డిమాండ్ చేశారు.

## డాక్టర్ నాయుడుని కలిసిన పోట్లూరి



**కావలి రూరల్, అక్టోబరు 18 ప్రభాతవార్త** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడుని తెలుగుదేశం పార్టీ న్యాయ విభాగ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా నియమించిన ప్రముఖ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు కలిశారు. కావలిలోని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ వైద్యశాలలో డాక్టర్ ప్రభాకర్‌నాయుడుని కలిసి దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి పోట్లూరి ఆశీస్సులు పొందారు. ఈ సందర్బంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ న్యాయవిభాగంలో ఎంతో మందికి సేవ చేసిన పోట్లూరి శ్రీనివాసులును తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించి టిడిపి న్యాయ విభాగ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఆయన రాబోవు రోజుల్లో మరెన్నో ఉన్నతపదవులు అలంకరించి పేద ప్రజలకు సేవ చేయాలని కోరారు.

## మాతంగి కృష్ణను పరామర్శించిన పట్టాభిరామిరెడ్డి



**నెల్లూరు అక్టోబర్ 18, ప్రభాతవార్త–వైద్యం** బుజబుజనెల్లూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వైసీపీ గూండాల చేతిలో దారుణంగా గాయపడి నగరంలోని సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో చికిత్స పొందుతున్న మాతంగి.కృష్ణని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి.ప ట్టాభి రామిరెడ్డి మంగళవారం పరామర్శించారు. అక్కడి డాక్టర్లను కృష్ణ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయనకి మెరుగైన వైద్యాన్ని అందించాలని వైద్యులను కోరారు. అనంతరం కృష్ణ కుటుంబసభ్యులను ధైర్యం చెప్పి ఏదైనా అవసరం అయితే తనను సంప్రదించాలని తెలిపారు. ఆయనతోపాటు పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## ఏపీ జెన్‌కో ప్రయివేటీకరణ టెండర్లను తక్షణం రద్దుచేయాలి



**నెల్లూరు,అక్టోబరు17 ప్రభాతవార్త–విద్య** ఏపీజెన్‌కో ను ప్రయివేటీకరించటంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం టెండర్లను పిలవడటం దారుణమని ఈ టెండర్ల ప్రక్రియను తక్షణం నిలిపివేయ్యాలని ఏపీజెన్‌కో జెఎసీ, పరిరక్షణ కమిటీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక సిఐటియూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా పరిరక్షణ కమిటి కన్వీనర్ ఎం.మోహనరావు మాట్లాడుతు జెన్‌కో ప్రయివేటీకరణ కోసం రాష్ట్ర ప్రభత్వం క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. జెన్‌కో ప్రయివేటీకరణను వ్యతిరేఖిస్తు కర్షకులు, కార్మికులు, ఉద్యోగసంఘ, ప్రజా సంఘ నాయులు గత 275 రోజులుగా ఆందోళన చేపడుతున్నా ప్రభుత్వం పటించుకోకపోవటం విచారకరమన్నారు. నూతన ప్లాంట్ ప్రారంబోత్సవానికి ఈనెల 27న ముఖ్యమం త్రి జిల్లాకు రానున్నారని, అదానికి జెన్‌కోను కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైందన్నారు. తక్షణం టెండర్ల ప్రక్రియను నిలుపుదల చేయకుంటే ముఖ్యమంత్రి పర్యటనకు నిరసన సెగ తలుతుందని హెచ్చరించారు. సిఐటియూ జిల్లా ప్రధానకార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతు జెన్‌కో ప్రయివేటీకరణ నిర్ణయం సరైంది కాదన్నారు. దీనిని ఉపసంహరించకపోతే జెన్‌కోను ముట్టడిస్తామన్నారు. కార్మికుల ఆత్మగౌరవాన్ని గుర్తించి ప్రభుత్వం దిగి రావాలన్నారు. లేకుంటే తమ కమిటి ఆద్వర్యంలో ఆందోళణ ఉదృతం చేస్తామని హెచ్చరించారు.జెన్‌కో పరిరక్షణకోసం ఈనెల 20న నిర్వహించ తలపెట్టిన కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాందోణలను అందరూ పాలొ్గని విజయవంతం చేయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు టివివి ప్రసాద్, పి.శంకర్ కిషోర్, అల్లాడి గోపాల్, తదితరులుపాల్గొన్నారు.